క్లుప్తంగా

విఘ్నాధిపతి ఆశీస్సులు అందరికీ ఉండాలి



మధురానగర్(విజయవాడసెంట్రల్): గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ అందాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆకాంక్షించారు. మధురానగర్ నేతాజీ కాలనీలో సోమవారం నాగ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం జరిగింది. తొలుత ఎమ్మెల్యే విష్ణు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న బోనం నాగు ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులను అభినందించారు. అనంతరం సుమారు ఆరు వేల మందికి అన్నదానం జరిగింది.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని మహిళలకు సోమవారం కుట్టుమిషన్లు, పేదలకు దుస్తులు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. చిట్టినగర్ సొరంగం రోడ్డులోని విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో గొలగాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కుట్టుశిక్షణ పొందిన పేద మహిళలకు మిషన్లు అందజేయడం అభినందనీయమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పురందేశ్వరి పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న గొలగాని రవికృష్ణ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్‌బాజీ, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి నాగభూషణం, మిట్ట వంశీ పాల్గొన్నారు.

మహిళా బిల్లు ప్రగతికి సంకేతం

విజయవాడ కల్చరల్: మహిళా బిల్లు ప్రగతికి సంకేతమని విశ్రాంత అధ్యాపకుడు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక, తెలుగు కళావాహిని, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ, జీఆర్‌కు పోలవరపు సాహితీ సమితి ఆధ్వర్యాన గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో మంగళవారం మహిళాబిల్లు, పరిమితులు, ప్రయోజనాలు, మహిళా చైతన్యం అంశంగా అభినందన సభ, సినీ సంగీత విభావరి, మహిళలకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కోశాధికారి రాజశేఖర రాహుల్, జనవిజ్ఞావేదిక ప్రతినిధి మురళీధరరాజు, రాంప్రసాద్, వివిధ సంస్థల ప్రతినిధులు సింగంశెట్టి చంద్రశేఖర్, చెట్లపల్లి మారుతీ ప్రసన్న, ప్రసూన రామన్ మహిళల బిల్లును స్వాగతించారు. గాయనీ గాయకులు దేశభక్తి గీతాలను ఆలపించారు.

ఘనంగా సంకటహర చతుర్థి పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం సంకట హర చతుర్థి సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను మందిర కమిటీ కార్యదర్శి కుంచనపల్లి రవిశంకర్, కోశాధికారి మందలపర్తి సత్య శ్రీహరి తదితరులు పర్యవేక్షించారు. అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో సోమవారం సాయంత్రం సంకట హర చతుర్థి సందర్భంగా పూజలు అభిషేకాలు జరిగాయి. పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమ సుందర వరప్రసాద్ పర్యవేక్షించారు.

ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛే ప్రాణవాయువు

చర్చా వేదికలో వక్తలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రాణవాయువు వంటిదని సిద్ధార్థ లా కాలేజీ ప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్ బాబు అన్నారు. పత్రికా స్వేచ్ఛతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తద్వారా రాజ్యాంగ విలువలు రక్షించబడతాయని ఆయన స్పష్టం చేశారు. 'సేవ్ జర్నలిజం డే' ను పురస్కరించుకుని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాజ్యాంగం విలువలు- ప్రజాస్వామ్యం పత్రికా స్వేచ్ఛ అనే అంశంపై చర్చా వేదిక జరిగింది. దివాకర్ బాబు మాట్లాడుతూ పత్రికారంగం ప్రజాసమస్యలను ప్రతిబింబించినప్పుడే ప్రజలు కూడా పత్రికా రంగానికి, పాత్రికేయులకు బాసటగా నిలుస్తారని పేర్కొన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, ప్రజాశక్తి సంపాదకులు తులసీదాసు, ప్రధాన కార్యదర్శి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

పాయకాపురం(విజయవాడరూరల్): గాంధీ మార్గం నేటి తరానికి అనుసరణీయమని రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని పైపులరోడ్డు సెంటర్‌లోని ఆయన విగ్రహానికి డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ అహింస, సత్యాన్ని ఆయుధాలుగా చేసుకుని, శాంతియుతంగా పోరాటం చేసి దేశానికి గాంధీ మహాత్ముడు స్వాతంత్య్రం సాధించారని తెలిపారు. ఆ మహనీయుడి ఆశయాలను ఆచరణలో నెరవేర్చి చూపుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేయడమే నిదర్శనమన్నారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమ్మడి రమాదేవి, ఎండీ షాహినా సుల్తానా, జానారెడ్డి, నాయకులు అలంపూరు విజయ్, హఫీజుల్లా, ఉమ్మడి వెంకట్రావు, అఫ్రోజ్, బత్తుల దుర్గారావు, ఎస్కే ఇస్మాయిల్, బెజ్జం రవి తదితరులు పాల్గొన్నారు.



పైపులరోడ్డు సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ

మహాత్ముడి ఆశయ సాధనకు కృషి

మధురానగర్(విజయవాడసెంట్రల్): మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు బి. వసంతకుమార్ సూచించారు. దుర్గాపురం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన సోమవారం మహాత్మా గాంధీ జయంతి జరిగింది. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

శాంతి, అహింసతో ముందుకు సాగాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన శాంతి, అహింసా మార్గాల్లో నడుచుకోవాలని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సత్యానంద్ అన్నారు. సోమవారం గాంధీనగర్‌లోని జిల్లా కారాగారంలో మహాత్మాగాంధీ 154 వ జయంతి సందర్భంగా 'ఖైదీల సంక్షేమ దినోత్సవం' నిర్వహించారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యానంద్ మాట్లాడుతూ పరివర్తనకు ఆయన సిద్ధాంతాలను అనుసరించాలన్నారు. న్యాయమూర్తులు ఎస్. రజని, డి.శేషయ్య, సి. రమణారెడ్డి, జి.లెనిన్‌బాబు, వి.విజయ్‌కుమార్‌రెడ్డి, బీవీ రావు మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అనంతరం కారాగారంలో మొక్కలు నాటారు. జైలును పరిశీలించారు. న్యాయమూర్తులను కారాగార పర్యవేక్షణాధికారి సన్మానించారు.



ఖైదీల సంక్షేమ దినోత్సవంలో మాట్లాడుతున్న జడ్జి సత్యానంద్

జైల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి హంసపాల్, జైలర్ వేణు, డెప్యూటీ జైలర్స్ గోపయ్య నాయక్, ప్రభు కుమార్, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎంజీ రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన చిత్ర లేఖనం, వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె. రమాదేవి, వై.ధనలక్ష్మి, డి.రమేష్, కె.రాంబాబు, కుమార్, దుర్గాంబ, విద్యార్థులు పాల్గొన్నారు.

రామ్మోహన గ్రంథాలయంలో..

ఎంజీ రోడ్డులోని రామ్మోహన గ్రంథాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రంథాలయ అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు.. గాంధీజీ, శాస్త్రి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దమ్మాల రామచంద్రరావు, కార్యదర్శి వేములపల్లి కేశవరావు, కమిటీ సభ్యులు, సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్బీపేట(విజయవాడతూర్పు): గాంధీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత అన్నారు. కస్తూర్బాయ్ పేటలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పాయకాపురం(విజయవాడరూరల్): గాంధీ ఆశయాలకనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అలంపూరు విజయ్, ఉమ్మడి వెంకట్రావు, బత్తుల దుర్గారావు, రామిరెడ్డి, వెన్నం రత్నారావు, రఫీ, ఆర్ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నివాళి

మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురంలో సోమవారం దుర్గాపురం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యాన గాంధీ జయంతి జరిగింది. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి, సీనియర్ వాకర్, కార్పొరేటర్ బాలిగోవిందులతో కలిసి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దుర్గాపురం వాకర్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో..

సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డులోని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి.. గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ 61 డివిజన్ అధ్యక్షులు బల్లెం కిషోర్, నాయకులు కమ్మిలి రత్నకుమార్, ఎంసతీష్ తదితరులు పాల్గొన్నారు

- మహాత్ముని బాటలో జగనన్న ప్రభుత్వం పయనిస్తోందని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హఫీజుల్లా కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీమ్, తదితరులు గాంధీ సేవలు కొనియాడారు.

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): సత్యనారాయణపురంలోని ఆంధ్రరత్న పార్కు వద్ద మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విష్ణు.. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కొల్లూరు రామకృష్ణ, వైఎస్సార్ సీపీ 33వ డివిజన్ కోఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాసరావు, నాయకులు శనగవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తరంజన్ గ్రంథాలయంలో..

స్థానిక సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రంథాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్.. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 'మహాత్మా గాంధీ సూక్తులు' అంశంపై వకృత్వ పోటీలు, చిత్రలేఖనం, దేశ భక్తి గీతాలు తదితర పోటీలను నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో..

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. వారి చిత్రపటానికి సీపీ టీకే రాణా పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతీయులందరూ గౌరవించే గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. అలాంటి మహానుభావుల ఆలోచనలు, సంస్కరణలు మన అందరికీ ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో డీసీపీ విశాల్ గున్ని, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాయకాపురం(విజయవాడరూరల్): 61వ డివిజన్ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు డివిజన్ పార్టీ అధ్యక్షుడు బల్లెం కిషోర్ అధ్యక్షతన జరిగాయి. పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్, స్పందన సేవాసమితి అధ్యక్షులు ఇమ్మనేని కృష్ణప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. పుచ్చలపల్లి సుందరయ్య హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో అలంపూరు విజయ్, హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం మైనం



నివాళులర్పిస్తున్న సీపీ టీకే రాణా



వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, కార్పొరేటర్ షాహినా సుల్తానా, హఫీజుల్లా



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జమలపూర్ణమ్మ

ఆయన జీవితం ఆదర్శప్రాయం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికి ఆదర్శ ప్రాయమని గాంధీ దీక్షల వ్యవస్థాపకుడు, గాంధీజీ ఆలయ వ్యవస్థాపకుడు రాంపిళ్ల జయప్రకాష్ పేర్కొన్నారు. పాలప్రాజెక్టు సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ఆవరణలోని గాంధీ ఆలయంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. పలువురు విద్యార్థులు గాంధీజీ దీక్షలను విరమించారు. తొలుత గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలను నిర్వహించారు. గాంధీ ఆశయాలను విశ్వవ్యాప్తం చేయడానికి దీక్షలను ప్రారంభించామన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అజ్మీరా రాంపండు, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, తమ్మిన హనుమ, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ సెక్రటరీ గోళ్ల నారాయణరావు, ముక్కామల పెద్దబాబు, కోడూరి రామ్మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వ మానవాళి కోసం గాంధీ హోమం చేశారు రాంపిళ్ల జయప్రకాష్ ఆధ్వర్యంలో ఉప్పలూరి లక్ష్మీ నారాయణ హోమాన్ని నిర్వహించారు. గాంధీజీ నిత్య పూజ విధానం పుస్తకాన్ని ఆవిష్కరించారు.



ఎస్ఏఎస్ కాలేజీలో గాంధీ దీక్షలను విరమిస్తున్న విద్యార్థులు

హస్పేస్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌నగర్‌లోని వాసవి భవన్‌లో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ తరపున గాంధీ విగ్రహానికి క్లబ్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు హాజరత్తయ్యగుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా గవర్నర్ రామచంద్రరావు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన సంస్థలో ఇన్‌చార్జి డాక్టర్ బి.వెంకటేశ్వర్లు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరిశోధన అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అనిత



నివాళులర్పిస్తున్న దుర్గాపురం డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు



దుర్గాపురంలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న విష్ణు, కొండాయగుంట మల్లీశ్వరి, బాలి గోవిందు



చిత్తరంజన్ గ్రంథాలయంలో మహాత్ముని జయంతి వేడుకల్లో విద్యార్థులు



నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోటశ్రీనివాస్

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

పటమట(విజయవాడతూర్పు): పరిసరాలను శుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. సోమవారం వీఎంసీ ఆధ్వర్యాన డాక్టర్ అంబేడ్కర్ పార్క్‌లో స్వచ్ఛతా హీ సేవ ముగింపు కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, ఎ.పి.డి.ఐ.సి చైర్‌పర్సన్ బండి నాగేంద్ర పుణ్యశీల, డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శ్రీశైలజ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బందరు కాలువ వెంబడి ఉన్న ఈ పార్క్‌ను తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో తీసుకురావటం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో భాగంగా 15 రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవను ప్రణాళిక ప్రకారం దిగ్విజయంగా నిర్వహించారని ఇందులో ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వాములుగా చేయటం హర్షణీయమన్నారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ నగరంలోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలో, గాంధీ హిల్, కెనాల్ బండ్స్ తదితర ప్రాంతాలలో 15 రోజుల నుంచి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. శనివారం గంట శ్రమదానంతో బస్‌స్టాండ్ ప్రాంతంలో శుభ్రం చేశామన్నారు. అనంతరం పలువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లను, క్లాప్ సిబ్బందిని సన్మానించారు. అనంతరం సోషల్ మీడియా ద్వారా నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందించి, పారిశుద్ధ్య సిబ్బందికి రెయిన్ కోటులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో 21, 22 డివిజన్ల కార్పొరేటర్లు తాటిపర్తి కొండారెడ్డి, పుప్పల నరసకుమారి, వీఎంసీ చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్, అదనపు కమిషనర్ (జనరల్) శకుంతల, అదనపు కమిషనర్ (జనరల్) కె.వి.సత్యవతి, డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) వెంకటలక్ష్మి, ఎస్టేట్ ఆఫీస్ శ్రీనివాస్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రత్నావళి తదితరులు పాల్గొన్నారు.



శానిటరీ ఇన్‌స్పెక్టర్లను సన్మానిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, కమిషనర్ స్వప్నిల్ దినకర్

శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే జేవీవీ ఆశయం

కృష్ణలంక(విజయవాడతూర్పు): శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి వ్యాప్తి చేయడమే జనవిజ్ఞాన వేదిక(జేవీవీ) ప్రధాన ఆశయమని సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో సోమవారం జేవీవీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌కు సంతాపం తెలిపారు. గేయానంద్ మాట్లాడుతూ సైన్స్‌పై దాడి జరుగుతున్న ప్రస్తుత తరుణంలో మేధావులు, విద్యావంతులు సమర్థంగా దీన్ని ఎదుర్కోవాలన్నారు. సమావేశంలో శాస్త్ర విజ్ఞానాన్ని రాష్ట్రంలో నలుమూలాల వ్యాప్తి చేయాలని నిర్ణయించారు. 12 విభాగాలకు సబ్ కమిటీ కన్వీనర్లను నియమించారు. కార్యక్రమంలో జేవీవీ ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, పూర్వ అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): చంద్రన్న సంచార చికిత్స పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని మింగేసిన టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ అంబటి నాగరాధాకృష్ణ యాదవ్ అన్నారు. విజయవాడ ముత్యాలంపాడులో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అందిన కాడికి దోచుకున్న టీడీపీ నేతలు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్న చందంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరిట టీడీపీ హయాంలో కేవలం చంద్రబాబు కుటుంబానికి, పార్టీ శ్రేణులకే ధన రూపేణా సంక్షేమ ఫలాలు అందాయి తప్ప ప్రజలకు కాదన్నారు. టీడీపీ సిగ్గు తెచ్చుకోవాలని హితవు పలికారు

ప్రభుత్వ సేవలు చేరువ చేసిన సీఎం జగన్

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సేవలను సకాలంలో ప్రజలకు చేరేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని డెమోక్రటిక్ ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.జోసఫ్ కిషోర్ అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నగరంలోని సంఘం కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. సచివాలయంలోని ఉద్యోగులు కేక్ కట్ చేశారు. జోసఫ్ కిషోర్ మాట్లాడుతూ అవినీతి రహితంగా ప్రజలకు సేవలు చేరాలనే ఉద్దేశంతో జగన్‌మోహన్‌రెడ్డి వార్డు, గ్రామ సచివాలయాలను ప్రారంభించి నేటితో నాలుగు సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలోని లక్షా ముప్పై వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.రాజ్యలక్ష్మి, కోశాధికారి టి.దుర్గాప్రసాద్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.నూతన్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణ, పి.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సంఘం నాయకులు

పర్యావరణ పరిరక్షణకు శ్రమదానం

బీబీఏ అధ్యక్షుడు సుందర్



సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) అధ్యక్షుడు కేబీ సుందర్ తెలిపారు. జాతి పిత మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను సోమవారం విజయవాడ కోర్టు ప్రాంగణంలోని బీబీఏ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీబీఏ గవర్నింగ్ బాడీ సభ్యులు కోర్టు కాంప్లెక్స్‌లో శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సుందర్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ప్రతి నెలా మొదటి శనివారం కోర్టు పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రమదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీబీఏ వైస్ ప్రెసిడెంట్ పుప్పాల శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ జన్ను శ్రీధర్, జాయింట్ సెక్రటరీ నరహరిశెట్టి జ్యోతి, ఆకుల పాండు రంగ విఠల్, బత్తుల వెంకటేశ్వర్లు, పి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.